# స్వార్థం

— కొండల అక్కారావు.

పరంధామయ్యగారు పోయాక— తల్లితండ్రీ తానే అయి పిల్లల్ని పెంచింది పార్వతమ్మ.

పిల్లలు పెళ్ళీడుకొచ్చారు. అబ్బాయి చదువు పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నంలో వున్నాడు. అమ్మాయి ఖాళీగా వుండకుండా ఇంటి పనులతోపాటు, కుట్లు, అల్లికలు నేర్చుకుంటోంది.

పార్వతమ్మకు వున్న సమస్యల్లా కూతురి పెళ్ళి గురించే ఈ రోజుల్లో 'కట్నం' లేకుండా పెళ్ళాడే వారున్నారా? అంటూ తరుచూ మథనపడుతుండేది.

ఒక రోజు పార్వతమ్మగారికి దూరపు బంధువు, అన్నయ్య వరసైనవాడు అయిన వెంకట్రావ్, పని మీద విశాఖపట్నం వస్తూ వీళ్ళింటి కొచ్చాడు.

అతిథి మర్యాదలు జరిగాక, మాటల సందర్భంలో కూతురి పెళ్ళి విషయం కదిపింది.

అన్నయ్యా! నీ ఎరుకలో ఏమైనా మంచి సంబంధాలుంటే చూడరాదూ, దాని పెళ్ళి కానిచ్చేద్దాం. దాని పెళ్ళి జరిగేంత వరకూ, నాకు మనశ్శాంతి లేదు అంటూ చెప్పింది.

'అలాగే చెల్లెమ్మా! నాకు తెల్సిన ఓ అబ్బాయి వున్నాడు. బి.కాం. చదివి ప్రస్తుతం బేంక్‌లో జాబ్ చేస్తున్నాడు. ఆదర్శ భావాలుగల యువకుడు. కుర్రాడు బుద్ధిమంతుడు— అంటూ చెప్పాడు.

అలాగా అన్నయ్యా! అబ్బాయిని కనుక్కో, మా విషయాలు నీకు తెలియంది ఏముంది? కట్నం ఏమి యివ్వలేం. పెళ్ళి ఘనంగా జరిపిస్తాం— అంటూ చెప్పింది పార్వతమ్మ.

అలాగేలే చెల్లెమ్మా! ఏదో ఓ విషయం నే వెళ్ళి ఉత్తరం రాస్తాను— అంటూ ప్రయాణమయ్యాడు వెంకట్రావు.

అన్న విధంగానే, అబ్బాయికి విషయం చెప్పడం, పెళ్ళిచూపులు జరగడం, ఇరువర్గాలు సమ్మతించడం, పెళ్ళి ఘనంగా జరగడం జరిగిపోయింది.

కొన్నాళ్ళ తరువాత....

వెంకట్రావ్ పార్వతమ్మ గారింటికొచ్చాడు. కుశల ప్రశ్నలు అయాక....

చెల్లెమ్మా! నీతో ఓ ముఖ్యమైన విషయం మాట్లాడాలి.

అలాగా అన్నయ్యా! ఏంటి విషయం? అంటూ అడిగింది పార్వతమ్మ.

చెల్లెమ్మా! మీ అమ్మాయి పెళ్ళప్పుడు మా అమ్మాయికి, మీ అబ్బాయికి పరిచయం కలిగింది. అది కాస్తా ప్రేమగా మారింది. ఒకర్నొకరు పెళ్ళాడాలనే నిర్ణయించుకున్నారు.

పెద్దవాళ్ళుగా, పిల్లల కోరికలు తీర్చాలి కనుక— మీ అబ్బాయికి, మా అమ్మాయికి పెళ్ళి జరిపిద్దాం.

నీ అభిప్రాయం ఏమిటి?— అంటూ అడిగాడు వెంకట్రావ్‌గారు.

"దాందేముందిలే అన్నయ్యా!

అబ్బాయి, అమ్మాయి యిష్టపడుతున్నప్పుడు జరిపించడమే మంచిది.

కానీ.....

చెప్పమ్మా?

అది కాదన్నయ్యా అబ్బాయి ఏ ఇంటర్వ్యూ కెళ్ళినా, ఉద్యోగం వచ్చినట్లే వచ్చి పోతోంది. ఇరవై వేలు వరకూ అడుగుతున్నారు.

కనుక.... ఆ ఇరవై వేలు మీరివ్వగలరా? ఇది కట్నంగా కాదు. మీ అమ్మాయితో పెళ్ళయితే మీ అల్లుడే కదా? మీ అల్లుడి ఉద్యోగం కోసమే కదా?

**ఈ రోజుల్లో ఏ పనికాపని కష్టమైపోతోంది.** మీ అమ్మాయి సౌకర్యార్థం... గ్యాస్ స్టవ్, ఫ్రిజ్, కలర్ టి.వి. డబుల్ కాట్.... ఇవన్నీ లాంఛనాలుగా కాదు.

మీ అమ్మాయి సౌకర్యార్థం ..." అంటూ పార్వతమ్మ చెబుతుంటే, వెంకట్రావ్ గారికి కళ్ళు తిరిగాయి.

'ఎంతటికి ఎంత మార్పు!'

అమ్మాయి పెళ్ళి జరిగితే వాలు కట్నం ఏమి ఇవ్వలేం అని— తన కూతురి విషయంలో చెప్పిన ఈవిడేనా? తన కొడుకు విషయంలో యిన్ని గొంతెమ్మ కోరికలు కోరుతోంది.

మనిషి స్వార్థాన్ని జయించి, మానవత్వంతో ప్రవర్తించిన నాడే పున్నతుడు అవుతాడట!

కానీ.... అణువణువు స్వార్థంతో నిండిపోయిన్న నేటి సమాజంలో... మానవత్వంతో ఆలోచించేదెవరు? నూటికో కోటికో, పార్వతమ్మకు అల్లుడైన ఆదర్శభావాల యువకుల్లు తప్ప! అనుకొంటూ— ఏదొక విషయం నేవెళ్ళి ఉత్తరం రాస్తాను అంటూ ప్రయాణమయ్యాడు వెంకట్రావ్.


రు. 1,50,000ల బహుమతులు గెలుపొందండి ఎంట్రీఫీజులేదు



| | | |
|---|---|---|
| 16 | 15 | 20 |
| 21 | 17 | 13 |
| 14 | 19 | 18 |

మొదటి బహుమతి: బజాజ్ స్కూటర్ లేక వి.సి.ఆర్.
కన్సోలేషన్ ప్రైజ్: కలర్ టి.వి. రు. 800 లకే లేక జపాన్‌మోడల్
నేషనల్ టూ–ఇన్–వన్ రు. 500 లకే డైన్‌లింక్ పద్ధతి ద్వారా.

| | | |
|---|---|---|
| 17 | | |
| | 18 | |
| | | 19 |

పోస్ట్‌కార్డ్ మీద పైన చూపించిన విధంగా తొమ్మిది చదరపు గళ్ళు తయారుచేయండి. ఎటుకూడినా 54' వచ్చేలా 14నుంచి 22 అంకెలు ఉపయోగించండి. ఒక అంకెను ఒకేసారి ఉపయోగించాలి. మీ ఎంట్రీలను ఆర్డినరీ పోస్ట్‌ద్వారా 10 రోజులలో పంపండి. మొదటి ఇరవై ఎంట్రీలకు ఫోటోగ్రాఫిక్ కెమేరా ఫ్రీ.

NATIONAL AGENCIES (WM-22) Post Box No. 4926, S.J.Encl. New Delhi - 110 029